సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

పాడి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- పాడి పశువుల యూనిట్ గ్రౌండింగ్ రైతు రుణమాఫీపై బ్యాంకర్లతో రివ్యూ

కలెక్టరేట్, ఆగస్టు 2 : పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బ్యాంకర్లను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రైతు రుణమాఫీ, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పాడి పశువుల యూనిట్ల ఏర్పాటు అంశాలపై బ్యాంకర్లు, అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2వేల పాడి పశువుల యూనిట్లను 70 శాతం సబ్సిడీ, 30శాతం బ్యాంకు లింకేజీ రుణాలతో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మొదటి దశలో 619 యూనిట్ల పంపిణీకి పరిపాలన అనుమతులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35 వేల 676 మంది రైతులకు రూ.244 కోట్ల 82 లక్షల రు ణమాఫీ జరిగిందని తెలిపారు. రుణమాఫీ లబ్ధిదారులకు సంబంధించిన రుణాలు రెన్యూవల్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి భాస్కర్, వివిధ బ్యాంక్ కంట్రోలర్స్, జడ్పీ సీఈవో గీత, ఎంపీడీవోలు, అధికారులున్నారు.

వస్త్ర పరిశ్రమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలు, ఆదేశాల మేరకు ముందుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు పవర్ సబ్సిడీ కొనసాగించాలని పవర్‌లూం యజమానులు, ఆసాములు విజ్ఞప్తి చేశారు. గతంలో ఇచ్చిన విధంగా ఇవ్వాలని, ప్రభుత్వం నుంచి వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇప్పించాలని కోరారు. అనంతరం సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడారు. హైకోర్టు కేసు, ఆర్ఈసీ ఆదేశాల మేరకు 10 హెచ్‌పీల వరకు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. సమావేశంలో టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్స్ ఏడీ సాగర్, సెస్ ఎండీ రవీందర్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

చెట్ల నరికివేతపై కలెక్టర్ ఆగ్రహం

వీర్నపల్లి, ఆగస్టు 2: చెట్లు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. గర్జనపల్లి నుంచి సిరిసిల్లకు వెళ్తుండగా మర్గమధ్యలో రంగంపేటలో రోడ్డు పక్కన చెట్లు నరికివేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. కొట్టి వేసిన 14 చెట్లకు బదులు 28 మొక్కలు నాటి ఫొటో పెట్టాలని కార్యదర్శిని ఆదేశించారు. మొక్కలు నాటకపోతే కేసు నమోదు చేయాలని ఎస్ఐ ఎల్లాగౌడ్‌కు ఫోన్‌లో సూచించారు.

మగ్గం నడవాలి.. నేతన్న బతకాలి

- బతుకమ్మ ఆడుతూ సర్కారుకు నిరసన తెలిపిన మహిళలు

సిరిసిల్ల పట్టణంలోని కార్మిక వాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : నేతన్నల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా కార్మిక వాడల్లో మహిళలు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. ఉపాధి కల్పించాలని నేతన్నలు పన్నెండు రోజులుగా చేపట్టిన రిలే దీక్షలకు అఖిలభారత మహిళా సంఘం సంఘీభావం తెలిపింది. శుక్రవారం కార్మిక క్షేత్రంలోని ప్రతి వార్డులో ఇంటింటికీ తిరిగి కార్మికులు పడుతున్న బాధలను, ప్రభుత్వ కక్షపూరితంగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు తెలియజేశారు. మగ్గం నడవాలి..నేతన్న బతకాలి అంటూ నినదిస్తూ బతుకమ్మ ఆటల ద్వారా ప్రభుత్వ తీరును ఎండ గట్టారు. ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల మాట్లాడుతూ, ఎనిమిది నెలలుగా సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో పన్నెండు మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో సమస్య పరిష్కారంపై మాట్లాడడం లేదన్నారు. బతుకమ్మ చీరెలు సిరిసిల్లలో తయారు చేయలేదని, సూరత్‌లో కిలోల కొద్ది కొనుక్కొచ్చారంటూ నేతన్నలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సబ్సిడీ తొలగించడం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్ని రద్దు చేయడం వల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలోకి కూరుకు పోయిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. నేతన్న బతుకులతో రాజకీయాలు చేయకుండా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే మహిళలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సూరం పద్మ, మహిళలు పాల్గొన్నారు.

నేతన్నలవి సర్కారు హత్యలే

- పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ

సిరిసిల్ల నేతన్నలవి ఆత్మహత్యలు కాదని, అవి సర్కారు హత్యలేనని పవర్ లూం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మండిపడ్డారు. ప్రజాపాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం నేతన్నలకు సరైన ఉపాధి కల్పించడం లేద ని విమర్శించారు. వస్త్ర పరిశ్రమ సమస్య లు పరిష్కరించి ఉపాధి కల్పించాలని నేతన్నలు చేపట్టిన రిలేదీక్ష పన్నెండో రోజుకు చేరింది. శుక్రవారం దీక్షను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా, ఆర్డర్లు ఇవ్వక పోవడంతో ఉపాధి కోల్పోయి కుటుంబ పోషణ భారమై 12 మంది నేతన్నలను ఆత్మహత్యలు చేసుకున్నట్లు తెలిపారు. నేతన్నల ఉపాధి అంశాన్ని రాజకీయ కోణంలో ఆలోచించకుండా సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీక్షలో వైఫని యూనియన్ అధ్యక్షుడు కుమ్మరికుంట కిషన్, ఎలిగేటి శ్రీనివాస్, మ్యాన రాజు, మిట్టపెల్లి ప్రసాద్, ఐలాల శంకర్, బచ్చు సదానందం, దీకొండ చందు, ఎనగందుల లింగేశ్, చెముటి రాము, భాస్కర్, జేఏసీ నాయకులు తాటిపాముల దామోదర్, హనుమాండ్ల రాంనారాయణ, యెల్దండి దేవదాస్, బూర కనకరాజు, మామిడాల జనార్దన్, అన్నల్‌దాస్ గణేశ్‌లున్నారు.

ఇచ్చిన అప్షన్లకు కట్టుబడి ఉండాలి

- దేవాదాయశాఖ ఉద్యోగులతో ఉన్నతాధికారులు
- కౌన్సెలింగ్‌కు హాజరైన దేవాలయ ఉద్యోగులు

హైదరాబాద్‌లో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో కౌన్సెలింగ్‌కు హాజరైన పలు ఆలయాల ఉద్యోగులతో రాజన్న ఆలయ ఉద్యోగులు

వేములవాడ, ఆగస్టు 2: రాష్ట్ర దేవాదాయ శాఖ ఉద్యోగుల బదిలీల కోసం ఇచ్చిన అప్షన్లకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు ఉద్యోగులను హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో బదిలీల కోసం అప్షన్లు పెట్టుకున్న ఉద్యోగులకు దేవాదాయశాఖ అదనపు కమిషనర్ జ్యోతి, ఆర్‌జేసీ కృష్ణవేణి, డీసీ కృష్ణ ప్రసాద్ కమిటీ కౌన్సెలింగ్ నిర్వహించింది. ఆలయ ఉద్యోగుల క్యాడర్‌లో ఏఈవోలు, పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లను క్యాడర్ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఆలయాలను యూనిట్‌గా తీసుకొని బదిలీ ప్రక్రియ నిర్వహించగా, బదిలీ అప్షన్లలో మూడు దేవాలయాల మాత్రమే ఎంచుకోవడాన్ని అధికారులు ప్రశ్నించారు. ఇచ్చిన అప్షన్లకు కట్టుబడే ఉంటారని ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పైరవీలకు తావు లేదని హెచ్చరిస్తూనే నిబంధనల ప్రకారం బదిలీలు నిర్వహిస్తామని ఇందుకు అంగీకారం తెలుపుతూ సంతకం చేసి వెళ్లాలని ఉద్యోగులను ఆదేశించారు. ఉద్యోగుల బదిలీలు సర్వసాధారణమే అయినప్పటికీ దేవాదాయ శాఖలో ఉద్యోగుల బదిలీలు మాత్రం అధికారుల తీరు కిందిస్థాయి ఉద్యోగులను తీవ్ర వేదనకు గురిచేస్తోందని పలువురు వాపోయారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

CHANGE OF NAME

★K. Ravindar S/o Venkat Reddy (Old Name), H.No. 1-100, Nawabpeta, Chigurumamidi Mandal, Karimnagar Dist, my name was Changed as Kuthuru Ravinder Reddy S/o Venkat Reddy (New Name).
NTK-000

TO-LET

★కరీంనగర్ నుండి పెద్దపల్లికి పోయేటప్పుడు 100 ఫీట్ల త్రోవకు బొమ్మనకల్ ఫ్లైఓవర్ దగ్గర, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపుకు ఎదురుగాగల బిల్డింగ్‌లో క్రింద షట్టర్ మరియు పైన 2BHK ఫ్యామిలీ పోర్షన్ కిరాయికి ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331217

RENT / LEASE

★అల్గునూర్‌లో పరమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ యొక్క కాంపౌండ్ గోడను ఆనుకొని 30 గుంటల కమర్షియల్ ల్యాండ్ కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331218

RENT / LEASE

★అల్గునూర్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం దగ్గర 30 ఫీట్ల రోడ్‌కు 25 గుంటల భూమిని కిరాయికి లేదా లీజుకు ఇవ్వబడును. Ph: 9390978999 / 7702388808.
NT-331219

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఇన్‌చార్జి కమిషనర్‌గా మీర్జా ఫసహత్ అలీబేగ్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 2: సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. కాగా ప్రస్తుతం మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మీర్జా ఫసహత్ అలీ బేగ్ శుక్రవారం కమిషనర్‌గా అదనపు బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో దొంగతనం

గంభీరావుపేట, ఆగస్టు 2: మండల కేంద్రంలోని తాళం వేసిన దుద్దెడ విజయ ఇంట్లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో బీరువాను ధ్వంసం చేసి అందులో గల 2 తులాలనర బంగారం, 10 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారని బాధితురాలు విజయ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, ఆగస్టు 2 : విపత్తు నిర్వహణలో సేవలందించిన వ్యక్తులు, సంస్థలు 'సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్'కు తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ (విపత్తు నిర్వహణ) శాఖ డిప్యూటీ సెక్రటరీ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పేర్కొన్నారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. అవార్డు కోసం దరఖాస్తులను పోర్టల్ https://awards.gov.inలో ఈ నెల 31వ వరకు మీరు అందించిన సేవా దృశ్యాలను అప్‌లోడ్ చేయాలని ఆయన సూచించారు.

కూలిన ఇంటి పైకప్పు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 2: కురుస్తున్న వర్షాలకు బొప్పాపూర్‌కు చెందిన మహ్మద్ బియాషా ఇల్లు ఒక గది పైకప్పు శుక్రవారం రాత్రి ఒక్కసారిగా కుప్ప కూలింది. బియాషా, ఖలీద్, పిల్లలు గదిలో నిద్రించగా, ఉదయం ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పక్కన గది పైకప్పు కూలిపోవడంతో భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం సాయమందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెట్లు నరికిన ముగ్గురికి జరిమానా

వీర్నపల్లి, ఆగస్టు 2 : మండలంలోని బంజేరులో రోడ్డ వెంబడి నాటిన చెట్లను నరికిన తుడుం చందు, పర్లపల్లి నర్సయ్య, కత్తెర పాక నర్సయ్యలకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున పంచాయతీ కార్యదర్శి రణధీర్ జరిమానా విధించారు. అనుమతులు లేకుండా చెట్లు నరకవద్దని హెచ్చరించారు.

కడుపునొప్పితో మహిళ ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 2: నారాయణపూర్ గ్రామానికి చెందిన చకినాల స్రవంతి(32) గురువారం కడుపునొప్పితో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా మండల కేంద్రంలో ని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్రవంతికి భర్త దేవరాజు, కుమారుడు అన్విత్(8), కూతురు హైద్యశ్రీ(6) ఉన్నారు.

బిల్లుల వసూళ్లపై దృష్టి పెట్టాలి

ముస్తాబాద్, ఆగస్టు 2 : సెస్ సిబ్బంది విద్యుత్ వినియోగదారులకు సేవలతోపాటు బిల్లుల వసూళ్లలోనూ ముందుండాలని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. సెస్ కార్యాలయంలో ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల సిబ్బంది సమావేశం శుక్రవారం సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇక్కడ డివిజనల్ ఇంజినీర్ మహేందర్, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి వెంకటేశం, అసిస్టెంట్ ఇంజినీర్లు విష్ణు తేజ, సతీశ్, తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వేములవాడ రూరల్, ఆగస్టు 2: వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన తిప్పారవేణి నాంపల్లి, నూనె దీవెనమ్మలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను వేములవాడ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, ఆర్‌సీరావు, గ్రామాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, శ్రీనివాస, నరసింహారెడ్డి, సందీప్‌రెడ్డి, చిట్ల శ్రీనివాస ముత్తయ్య, రాములున్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ, ఆగస్టు 2: వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, నాయకులున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి జరిమానా

రుద్రంగి, ఆగస్టు 2: రుద్రంగిలో మద్యం తాగి పట్టుబడిన ఆరుగురికి జరిమానా విధించామని ఎస్ఐ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదుగురు వాహనదారులకు వెయ్యి చొప్పున, ఒకరికి రూ.2వేల చొప్పున వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కావేటి సుజన జరిమానా విధించారని పేర్కొన్నారు.

డీలక్స్ బస్సు విజేతలకు బహుమతుల ప్రదానం

కలెక్టరేట్, ఆగస్టు 2 : జిల్లాలో ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాలతో డీలక్స్ బస్సుల్లో ప్రయాణించిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. శుక్రవారం సిరిసిల్ల పాత బస్టాండులో సిరిసిల్ల-వరంగల్, సిరిసిల్ల-కరీంనగర్ నాన్ స్టాప్ రూట్‌లోని డీలక్స్ బస్సుల్లో ప్రయాణించగా డ్రాలో గెలుపొందిన మహిళలకు డీఎం ప్రకాశ్ రావు బహుమతులు అందజేశారు. ఇక్కడ సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌చార్జి రామకృష్ణ, సేఫ్టీ వార్డెన్ రాంరెడ్డి, కంచెర్ల రవిగౌడ్ తదితరులున్నారు.

నీరు నిల్వ ఉండవద్దు

వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట : వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జిల్లా వైద్యాధికారి వసంత్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలను జాతీయ కీటక నియంత్రణాధికారి రాజగోపాల్‌తో కలిసి తనిఖీ చేశారు. ఇక్కడ ఇన్‌చార్జి మండల వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి, సీహెచ్‌వోలు బాలచందర్, ఆంజనేయులు, తదితరులున్నారు.

గండి పూడ్చిన రైతులు

వీర్నపల్లి, ఆగస్టు 2: మండలంలోని వన్‌పల్లిలో రామ లక్ష్మణకుంటకు వచ్చే కాలువకు శుక్రవారం గండిపడగా, 10 మంది రైతులు కలిసి ఇసుక సంచులు, చెట్ల కొమ్మలను వేసి పూడ్చారు. అలాగే వర్షపు నీరు కుంటలోకి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది వర్షాలకు గండి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడ్డారు.

ఘనంగా మహాలింగార్చన

వేములవాడ టౌన్ ఆగస్టు 2: మాసశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాజన్న ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రి మహాలింగార్చనను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి 11 మంది రుత్విక్కులు మహాన్యాస పూర్వక ఏకదాశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు నమిలికొండ ఉమేశ్ ఆధ్వర్యంలో అర్చకులు మహాలింగార్చనను వైభవంగా నిర్వహించారు.

అజ్మీరా రాజుకు కొండూరి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కొండూరి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 2: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన అజ్మీరా రాజును కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు శుక్రవారం పరామర్శించారు. బాధితుడికి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తామని ఆయన భరోసానిచ్చారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, వీర్నపల్లి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, నిమ్మల బాబు తదితరులున్నారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

లింగాల సురేశ్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 2: తన అన్న కొడుకు మృతిపై అనుమానాలున్నాయని విచారణ చేయాలని ఓ వృద్ధుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, నారాయణపూర్‌కు చెందిన లింగాల సురేశ్ (35) మహారాష్ట్రలోని బిలోలి జిల్లా బుసావల్‌లో కల్లు దుకాణం నడుపుతూ జీవిస్తున్నాడు. పదేళ్ల క్రితం బండలింగంపల్లికి చెందిన స్వాతిని పెళ్లి చేసుకున్నాడు. అప్పటి నుంచి నారాయణపూర్‌లో ఉంటూ బతుకు దెరువుకు మహారాష్ట్రకు వెళ్లి వస్తున్నాడు. గురువారం మహారాష్ట్ర నుంచి గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం గొల్లపల్లి వెళ్తున్నానని చెప్పి వెళ్లి, తిరిగి వస్తున్న క్రమంలో వాసవీ మాత ఆలయం వద్ద బైక్‌ను నిలిపి పడిపోయాడు. అక్కడే ఉన్న హమాలీలు పాల మహేందర్, శివరాత్రి రవి సురేశ్‌ను లేపారు. అంబులెన్సుకు కాల్‌చేసి బాధితుడికి పరీక్షలు చేయగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సురేశ్ మృతిని తెలుసుకున్న అతని భార్య స్వాతి గుండెలవిసేలా రోధించింది. మృతుడి చిన్నాన్న లింగాల లక్ష్మీనారాయణ తన అన్న కొడుకు మృతిపై అనుమానముందని దీనిపై విచారణ చేయాలని ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. సురేశ్‌కు కూతురు అన్విత్(18నెలలు), కూతురు రితన్య(8) ఉన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

తెలంగాణ చౌక్, ఆగస్టు 2: జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ము స్కాన్-10 విజయవంతమైందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.గత జూన్‌లో జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌లో భా గంగా నిర్వహించిన కార్యక్రమాలను శుక్రవారం ప్రకటన ద్వారా వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 37మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చగా అందులో ఇద్దరిని పాఠశాలల్లో చేర్చినట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండని చిన్నారులను పనుల్లో పెట్టుకున్న 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

నీటి విడుదల

చందుర్తి,ఆగస్టు 2: ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ఆదేశాలతో ఇంజినీరింగ్ అధికారులు జోగాపూర్ పంప్ హౌస్ నుంచి శుక్రవారం నీటి విడుదలను ప్రారంభించారు. ఇక్కడ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రామస్వామి, నాయకులు పులి సత్యం, గొట్టె ప్రభాకర్ రైతులున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 2: ఐటీఐలో మూడో విడుత అడ్మిషన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కవిత తెలిపారు. మూడో విడుత అడ్మిషన్ల కోసం ఈనెల 12 వరకు గడువుందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. http://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

వేములవాడ, ఆగస్టు 2: వేములవాడ పట్టణంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన వేములవాడలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 3,4 తేదీల్లో వేములవాడ పట్టణంలోని బింగి మహేశ్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన తరగతులు నిర్వహించబోతున్నామని తెలిపారు. ఇక్కడ సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు బోయిని అశోక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములున్నారు.

దివ్యాంగుల ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 2: దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రామచంద్రం తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 9న మండల కేంద్రంలోని రైతు వేదికలో సదరమ్ సర్టిఫికెట్లు ఉన్న దివ్యాంగులు ఆధార్‌కార్డు జిరాక్స్, పొటోతో అప్లై చేసుకోవాలని సూచించారు.

బైక్ దొంగ అరెస్టు

ఇల్లంతకుంట, ఆగస్టు 2 : మండలంలోని అనంతగిరి గ్రామంలో గురువారం గొల్లపల్లి రమేశ్ బైక్ పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మండల కేంద్రంలోని గ్రామ శివారు జంగంరెడ్డి పల్లి కమాన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా సిద్దిపేటకు చెందిన వల్లెపు దేవదాస్ బైక్‌తో పట్టుబడ్డాడని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బైక్‌ను సీజ్ చేసి దొంగతనానికి పాల్పడిన దేవదాసును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

ఎస్ఐగా శేఖర్‌రెడ్డి

కోనరావుపేట, ఆగస్టు 2: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన ఎస్ఐ ఆంజనేయులు కామారెడ్డి జిల్లాలోని దోమకొండకు బదిలీ అయ్యాడు. నూతన ఎస్ఐగా సిరిసిల్ల ఎస్‌బీలో పనిచేస్తున్న శేఖర్‌రెడ్డి నియామకమవ్వగా, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

పచ్చదనంలో భాగస్వాములవ్వాలి

బోయినపల్లి, ఆగస్టు 2: స్వచ్